ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థకు ఐఎస్ఒ సర్టిఫికెట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకుగానూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి)కి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఒ) సర్టిఫికెట్ వరించింది. హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ మేనేజ్‌మెంట్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మంగళవారం తాడేపల్లిలోని ఎస్ఎస్‌డిసి కార్యాలయంలో నైపుణ్యాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, ఎమ్‌డి వినోద్ కుమార్‌కు ఐఎస్ఒ 2001-2015 సర్టిఫికెట్‌ను అందజేసింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థకు ఐఎస్ఒ సర్టిఫికెట్ రావటం చాలా ఆనందంగా ఉందని, ఈ సర్టిఫికెట్ ద్వారా ఎపిఎస్ఎస్‌డిసి మరో మైలురాయిని అధిగమించిందని చెప్పారు.

పింఛన్ల పంపిణీని అడ్డుకున్న చంద్రబాబు : మంత్రి మేరుగ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతినెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించే ప్రక్రియను అడ్డుకుని చంద్రబాబు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు అందకుండా చేసి, చంద్రబాబు ఇపుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. తన బంధువైన నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌తో పిటిషన్లు పెట్టించి పింఛన్ల పంపిణీని ఆపేశారని పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గంలో ఒక టిప్పర్ డ్రైవరుకు టికెట్ ఇస్తే తట్టుకోలేక అవహేళన చేస్తున్నారని అన్నారు.

మిమ్స్ ఉద్యోగుల ఆందోళన తీవ్రతరం

- **ర్యాలీ, రహదారిపై బైఠాయింపు**
- **150 మంది అరెస్టు, విడుదల**

ప్రజాశక్తి-విజయనగరం కోట

గత 62 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నా యాజమాన్యంగానీ, అధికారులుగానీ స్పందించకపోవడంపై మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు ఆందోళన తీవ్రతరం చేశారు. మిమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన మంగళవారం విజయనగరం జిల్లా తోటపాలెంలోని ఎల్‌బిజి భవనం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ రహదారిపై బైఠాయించారు. దీంతో వందలాదిగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు మిమ్స్ ఉద్యోగులను, నాయకులను బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో మిమ్స్ ఉద్యోగి దుప్పాడ ధనలక్ష్మి సొమ్మసిల్లి కింద పడిపోయారు. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు 150 మందిని అదుపులోకి తీసుకోగా, 75 మందిపై కేసులు నమోదు చేసి వ్యక్తిగత పూచీకతులపై విడిచిపెట్టారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టివి రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వేతన ఒప్పందం అమలు చేయాలని, సస్పెన్షన్‌లు, వేధింపులు ఆపాలని, ప్రభుత్వం ప్రకటించిన డిఎ అమలు చేయాలని, అన్యాయంగా తొలగించిన ఇద్దరు ఉద్యోగులను వెంటనే విధులోకి తీసుకోవాలని, అగ్రిమెంట్‌ను అమలు చేయాలని కోరుతూ పోరాడుతుంటే యాజమాన్యం చట్టాలను ధిక్కరించి మొండిగా వ్యవహరిస్తోందన్నారు. మిమ్స్‌లో ప్రజలకు సక్రమంగా వైద్య సేవలు అందడంలేదని తెలిపారు. చివరికి వైద్య విద్యార్థులకు చదువు కూడా అగిపోయిందన్నారు. అయినా అధికారులకు గానీ, ప్రజా ప్రతినిధులకు గానీ చీమకుట్టినట్లైనా లేదని తెలిపారు. యాజమాన్యం స్పందించి చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, కేసులతో ఉద్యమాన్ని ఆపలేరని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సుధారాణి, ఉద్యోగులు కె.కామునాయుడు, ఎం.రాంబాబు, కె.మధు, బంగారు నాయుడు, నాగభూషణం, మూర్తి, అప్పలనాయుడు, గౌరీ, స్వర్ణ, భవాని, ఆదినారాయణ పాల్గొన్నారు.

నాయకులను, మిమ్స్ ఉద్యోగులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఎసిబి వలలో ఎస్ఐ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా టంగుటూరుకు చెందిన ఎస్ఐ ఎ నాగేశ్వరరావు రూ.70 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం.. కాకుటూరువారిపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు గ్రామంలో అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా బ్యారన్ నిర్మిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. బ్యారన్ నిర్మిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటే రూ.లక్ష ఇవ్వాలని కొమ్మినేని శ్రీనివాసరావును ఎస్ఐ డిమాండ్ చేశారు. రూ.70 వేలు లంచం సొమ్మును మంగళవారం టంగుటూరులోని ఎస్ఐ నివాసం ఉంటున్న చెల్లెమ్మ తోట వద్ద ఎస్ఐకు శ్రీనివాసరావు ఇస్తుండగా అక్కడే మాటు వేసిన ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐపై కేసు నమోదు చేశారు.

నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇన్‌ఛార్జి భార్య, కుమారుడికి ముందస్తు బెయిల్

కర్నూలు ప్రతినిధి: భూ వివాదం కేసులో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డి భార్య, కుమారుడికి మంగళవారం ముందస్తు బెయిల్ లభించింది. శివానందరెడ్డి భార్య ఉమాదేవి, కుమారుడు కనిష్కరెడ్డిని హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి నాంపల్లి కోర్టుకు తరలించేందుకు సిద్ధమవ్వగా దీనిపై శివానందరెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిని రెండు రోజుల వరకూ అరెస్టు చేయకూడదని, ఇప్పటికే అరెస్టు చేసినట్లయితే సొంత పూచీకత్తుపై విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించడంతో మంగళవారం వారికి ముందస్తు బెయిల్ మంజూరైంది.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

5 పార్లమెంటు స్థానాలకు

1. కడప - వైఎస్ షర్మిల
2. రాజమండ్రి - గిడుగు రుద్రరాజు
3. బాపట్ల (ఎస్సి) - జెడి శీలం
4. కర్నూలు - పిజి రామ్‌పుల్లయ్య యాదవ్
5. కాకినాడ - ఎంఎం పల్లం రాజు

114 అసెంబ్లీ స్థానాలకు

అసెంబ్లీ స్థానం	అభ్యర్థి	అసెంబ్లీ స్థానం	అభ్యర్థి	అసెంబ్లీ స్థానం	అభ్యర్థి
1. ఇచ్ఛాపురం	-మసుపర్తి చక్రవర్తి రెడ్డి	40. పాలకొల్లు	-కె. అర్జునరావు	79. కనిగిరి	-కదిరి భవాని
2. పలాస	- మజ్జి త్రినాథ్ బాబు	41. నర్సాపురం	-కానూరి ఉదయ భాస్కర్	80. ఆత్మకూరు	-చెరువు శ్రీధర్ రెడ్డి
3. పాతపట్నం	-కొప్పురోతు వెంకటరావు	42. భీమవరం	-అంకెం సీతారాము	81. కొవ్వూరు	-ఎన్.మోహన్
4. శ్రీకాకుళం	- పైడి నాగభూషణ్‌రావు	43. ఉండి	-వి. వెంకట గోపాలకృష్ణ	82. నెల్లూరు రూరల్	- షేక్ ఫయాజ్
5. ఆమదాలవలస	-సన్నపాల అన్నాజీరావు	44. తణుకు	-కడలి రామారావు	83. సర్వేపల్లి	- పూల చంద్రశేఖర్
6. ఎచ్చెర్ల	-కరిమజ్జి మల్లేశ్వరరావు	45. తాడేపల్లిగూడెం	-ఎం.శేఖర్	84. గూడూరు (ఎస్సి)	- చిలకూరి వేమయ్య
7. నరసన్నపేట	- మంత్రి నర్సింహమూర్తి	46. ఉంగుటూరు	-పి.హరికుమార్ రాజు	85. సూళ్లూరుపేట (ఎస్సి)	-జి.తిలక్ బాబు
8. రాజం (ఎస్సి)	-కంభాల రాజవర్ధన్	47. దెందులూరు	-ఆలపాటి నరసింహమూర్తి	86. ఉదయగిరి	-సోము అనిల్ కుమార్ రెడ్డి
9. పాలకొండ (ఎస్టి)	-సరవ చంటిబాబు	48. పోలవరం (ఎస్టి)	-దేవెళ్ల సృజన	87. బద్వేల్ (ఎస్సి)	-ఎన్.దొర విజయ జ్యోతి
10. పార్వతీపురం (ఎస్సి	-బత్తిన మోహన్‌రావు	49. చింతలపూడి (ఎస్సి)	-ఉన్నమట్ల ఎలిజా	88. కోడూరు (ఎస్సి)	- గోశాల దేవి
11. సాలూరు (ఎస్టి)	- మువ్వల పుష్పారావు	50. తిరువూరు (ఎస్సి)	-లాం తాంతియా కుమారి	89. రాయచోటి	-షేక్ అల్లా భక్షు
12. చీపురుపల్లి	- తుమ్మగంటి సూరినాడు	51. నూజివీడు	-మరీదు కృష్ణ	90. నందికోట్కూరు (ఎస్సి)	-టి. ఆర్థర్
13. గజపతినగరం	-జి.కుర్మినాయుడు	52. గుడివాడ	-వడ్డాది గోవిందరావు	91. నంద్యాల	- గోకుల కృష్ణారెడ్డి
14. విజయనగరం	-సుంకరి సతీష్ కుమార్	53. కైకలూరు	-బొడ్డు నోబుల్	92. కోడుమూరు (ఎస్సి)	-పి. మురళీకృష్ణ
15. విశాఖ ఈస్ట్	- గుత్తుల శ్రీనివాసరావు	54. పెడన	-శొంఠి నాగరాజు	93. రాయదుర్గం	-ఎంబి చిన్న అప్పయ్య
16. మాడుగుల	-బిబిఎస్ శ్రీనివాసరావు	55. మచిలీపట్నం	-అబ్దుల్ మతీన్	94. ఉరవకొండ	- వై.మధుసూదన్ రెడ్డి
17. పాడేరు (ఎస్టి)	- ఎస్ బుల్లిబాబు	56. అవనిగడ్డ	- అందె శ్రీరామ్మూర్తి	95. గుంతకల్	-కావలి ప్రభాకర్
18. అనకాపల్లి	- ఐలా రామ గంగాధరరావు	57. పామర్రు (ఎస్సి)	-డివై దాస్	96. తాడిపత్రి	- జి. నాగిరెడ్డి
19. పెందుర్తి	- పి.భగత్	58. పెనమలూరు	- ఎలిసల సుబ్రమణ్యం	97. శింగనమల (ఎస్సి)	-సాకే శైలజానాథ్
20. పాయకరావుపేట (ఎస్సి)	- బొని తాతారావు	59. మైలవరం	-బొర్రా కిరణ్	98. రాప్తాడు	-ఎఎ శంకరయ్య
21. తుని	- జి. శ్రీనివాసరావు	60. నందిగామ (ఎస్సి)	-మందా వజ్రయ్య	99. మడకశిర (ఎస్సి)	-కె.సుధాకర్
22. ప్రత్తిపాడు	- ఎన్‌వివి సత్యనారాయణ	61. పెదకూరపాడు	-పమిడి నాగేశ్వరరావు	100. హిందూపూర్	-వి.నాగరాజు
23. పిఠాపురం	-మద్దేపల్లి సత్యానందరావు	62. తాడికొండ (ఎస్సి)	-చిలకా విజయ్ కుమార్	101. పెనుకొండ	-పి.నర్సప్ప
24. కాకినాడ రూరల్	- పిల్లి సత్య లక్ష్మి	63. పొన్నూరు	-జక్కా రవీంద్రనాథ్	102.పుట్టపర్తి	-మధుసూదన్ రెడ్డి
25. పెద్దాపురం	- తుమ్మల దొరబాబు	64. వేమూరు (ఎస్సి)	-బురగా సుబ్బారావు	103. కదిరి	-కెఎస్ షహనవాజ్
26. అనపర్తి	-వై.శ్రీనివాసరావు	65. ప్రత్తిపాడు (ఎస్సి)	-కె. వినయ్ కుమార్	104. తంబళపల్లె	-ఎం.ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
27. కాకినాడ సిటీ	-చెక్కా నూకరాజు	66. గుంటూరు ఈస్ట్	-షేక్ మస్తాన్ వలి	105. పీలేరు	-బి.సోమశేఖర్ రెడ్డి
28. రామచంద్రపురం	- కోట శ్రీనివాసరావు	67. చిలకలూరిపేట	-మద్దుల రాధాకృష్ణ	106. మదనపల్లె	-పవన్ కుమార్ రెడ్డి
29. ముమ్మిడివరం	-పాలేపు ధర్మారావు	68. నరసారావుపేట	- షేక్ మహబూబ్ బాషా	107. పుంగనూరు	-జి.మురళీ మోహన్ రెడ్డి
30. అమలాపురం (ఎస్సి)	-ఎ.సుభాషిణి	69. వినుకొండ	-చెన్నా శ్రీనివాసరావు	108. చంద్రగిరి	-కె.శ్రీనివాసులు
31. రాజోలు (ఎస్సి)	-సర్రెళ్ల ప్రసన్నకుమార్	70. గురజాల	-టి.యలమంద రెడ్డి	109. శ్రీకాళహస్తి	-పొతుగుంట రాజేష్ నాయుడు
32. కొత్తపేట	- రౌతు ఈశ్వరరావు	71. మాచర్ల	-వై. రామచంద్రారెడ్డి	110. సత్యవేడు (ఎస్సి)	-బి.బాబు
33. మండపేట	-కె. ప్రభాకర్‌రావు	72. దర్శి	-పి. కొండారెడ్డి	111. నగరి	-పి.రాకేష్ రెడ్డి
34. రాజానగరం	-ముండ్రు వెంకట శ్రీనివాస్	73. అద్దంకి	-అడుసుమిల్లి కిషోర్‌బాబు	112. చిత్తూరు	-జి.టి.రామ్
35. రాజమండ్రి సిటీ	- బి. లక్ష్మీ వెంకట ప్రసన్న	74. ఒంగోలు	-బిఆర్ గౌస్	113. పలమనేరు	-బి.శివశంకర్
36. రాజమండ్రి రూరల్	- బల్లేపల్లి మురళీధర్	75. కందుకూరు	-సయ్యద్ గౌస్ మెయిద్దీన్	114. కుప్పం	-ఆవుల గోవిందరాజులు
37. జగ్గంపేట	-ఎం.వి.వి. గణేశ్వరరావు	76. కొండపి (ఎస్సి)	-శ్రీపతి సతీష్		
38. కొవ్వూరు (ఎస్సి)	-ఎ. అరుణ కుమారి	77. మార్కాపురం	-షేక్ సైదా		
39. నిడదవోలు	- పి. సుబ్బారావు	78. గిద్దలూరు	- పి. పెద్ద రంగస్వామి		

ప్రజాశక్తి ఫిర్యాదుపై కొనసాగుతున్న సిఐడి విచారణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్న సమయంలో ప్రజాశక్తి అమరావతి బ్యూరో పేరుతో తప్పుడు కథనాన్ని తయారు చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన విషయంపై సిఐడి విచారణ కొనసాగుతోంది. డిఎస్‌పి స్థాయి అధికారి దీని విచారణ బాధ్యతలు చూస్తున్నారు. గత నెల 22న వచ్చిన ఈ ఫేక్ కథనంపై సిఐడికి, సైబర్‌క్రైం అధికారులకు ప్రజాశక్తి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేసిన వి సురేష్ నుంచి సిఐడి అధికారులు ఇప్పటికే స్టేట్‌మెంటు తీసుకున్నారు.

చైతన్య విద్యార్థిని ఆత్మహత్య కేసులో పలువురు అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

లైంగిక వేధింపుల కారణంగా గత నెల 28న కొమ్మాది చైతన్య కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న 17 ఏళ్ల డిప్లొమో విద్యార్థిని ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితునితోపాటు కళాశాలకు చెందిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను విశాఖ డిసిపి 1 (లా అండ్ ఆర్డర్) మణికంఠ మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తన కూతురు కనిపించడంలేదని అనకాపల్లి జిల్లా నాతవరానికి చెందిన మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిఎం.పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి పుటేజీలను పరిశీలించారు. కెమిస్ట్రీ ల్యాబ్ టెక్నీషియన్ శంకరరావును ప్రధాన నిందితునిగా గుర్తించారు. అతనిపై పోక్సో కేసు నమోదు చేశారు.

శంకరరావుతోపాటు హాస్టల్ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన, నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్‌ను నిర్వహిస్తున్నందున హాస్టల్ మేనేజ్‌మెంట్ సభ్యులు శంకర్ వర్మ, డిప్లమో కాలేజీ ప్రిన్సిపల్ గుల్లిపల్లి భాను ప్రవీణ్, హాస్టల్ వార్డెన్ వంటపతి ఉషారాణి, వార్డెన్ భర్త వంటపతి ప్రదీప్ కుమార్‌లను అరెస్టు చేశారు.

పాలిటెక్నిక్‌తో ఉన్నత స్థితికి

- **ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా)

పాలిటెక్నిక్ కోర్సు ద్వారా ఉన్నత స్థితికి చేరొచ్చని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జడ్‌పి పాఠశాలలో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, జెవివి ఆధ్వర్యాన పాలీసెట్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఐఐఐటి తర్వాత ఎపిఆర్‌జెసి, పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా తక్కువ ఖర్చుతో డిగ్రీ పొందొచ్చని తెలిపారు. ఎంతో డిమాండ్ ఉన్న పాలిసెట్‌కు ఉచితంగా శిక్షణ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలే కాకుండా సామాజిక బాధ్యతతోనూ యుటిఎఫ్ వ్యవహరిస్తోందని, పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లనూ అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

SBFC ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.103, ఒకటవ అంతస్తు, సి అండ్ బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చకల గ్రామం, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి (తూర్పు) ముంబై-400059.

డిమాండ్ నోటీసు

ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** నుండి ఆర్థిక సహాయాన్ని పొందారు. ఆర్థిక సహాయం పొందినప్పటికీ రుణగ్రహీతలు/ తనఖాదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినారని తెలియజేస్తున్నాము. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గ దర్శకాల ప్రకారం, **ఎస్‌బిఎఫ్‌సి** పుస్తకాలలో, ఇక్కడ పేర్కొన్న తేదీలలో ఖాతా నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI** చట్టం) మరియు సెక్షన్ 13 (12) కింద **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారికి అందించబడిన అధికారాల వినియోగంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో పాటు డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. కింద రుణగ్రహీతలు/తనఖాదారులు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని కింద పేర్కొన్న సంబంధిత తేదీల నుండి 60రోజులలోపు, నోటీసులో పేర్కొన్న మొత్తానికి ఒప్పంద రేటుకు మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మొదలైనవాటితో సహా తిరిగి చెల్లించవలసి ఉంటుంది. వారి చివరిగా తెలిసిన చిరునామాలపై వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడని విధంగా తిరిగి వచ్చాయి మరియు దీని గురించి పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడం జరిగింది.

రుణగ్రహీతల పేరు/చిరునామా/ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ	లోన్ నం. మరియు బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్ వివరణ
1. రవి వులి, 2. దేవి వులి, డో.నం.25-27-31, లక్ష్మీ నగర్, మెయిన్ రోడ్డు, తిరుపతమ్మ గుడి వద్ద, సాయి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **నోటీసు తేది : 15 ఫిబ్రవరి 2024 ఎన్‌పిఎ తేది : 6 ఆగస్ట్ 2021**	**లోన్ ఎకౌంట్ నెం. 519997 (PR00434660) లోన్ మొత్తం : రూ. 6,50,000/- లోన్ ఎకౌంట్ నెం. 549996 (PR00461332) లోన్ మొత్తం : రూ. 8,50,000/- లోన్ ఎకౌంట్ నెం. RME519997 (PR00852089) లోన్ మొత్తం : రూ. 74,530/- బకాయి మొత్తం : రూ. 29,05,425/-** (ఇరవై తొమ్మిది లక్షల ఐదు వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) 12 ఫిబ్రవరి, 2024 నాటికి.	గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నల్లపాడు, నల్లపాడు సబ్ డివిజన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామం యొక్క ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 78.0 చ.గ.లు. లేదా 65.21 చ.మీ.లు. తో పాటు డో.నం.160/ఎ1 లో ఆర్‌సిసి భవనంతో రెసిడెన్షియల్ స్థలం మరియు ఆస్తి క్రింది విధమైన హద్దులు (డాక్యుమెంట్ నం.1641/2011 ప్రకారం) : తూర్పు : 20 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : అదప కోటేశ్వరరావుకు సంబంధించిన ఆస్తి, ఉత్తరం : ఏపూరి కవితకు సంబంధించిన ఆస్తి, దక్షిణం : తోట కుమారికి సంబంధించిన ఆస్తి.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు ఈ నోటీసు ఇచ్చిన తేదీ నుండి 60 రోజులలోపు ఫ్యూచర్ ఇంట్రస్ట్ మరియు వర్తింపు కేబుల్ ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించాలని నోటీసు ఇవ్వబడింది. **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించే నిబంధనల ప్రకారం రుణగ్రహీతలు మరియు తనఖా పెట్టేవారి సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా సెక్యూర్డ్ అసెట్‌లకు వ్యతిరేకంగా ఈ నోటీసు తేదీ 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఏ రుణగ్రహీత, సురక్షితమైన రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించిన అతని సురక్షిత ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.

తేది: 3 ఏప్రిల్, 2024, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్.

HINDUJA HOUSING FINANCE — హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై, -600 015, తమిళనాడు, ఇండియా
రీజనల్ ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4ఎ) (రూల్ 8(6))

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దీని కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్‌మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు బ్రాంచి 3వ అంతస్తు, బిడిపి ప్లాజా, బ్యాంక్ రోడ్, న్యూ కాటన్ మార్కెట్, విద్యానగర్, కర్నాటక, హుబ్లి-580029 వద్ద కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టంగా" పిలువబడును) క్రింద తాకట్టుపెట్టబడిన స్థిరాస్తి అమ్మకం. ఏదైతే, హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారిగా బకాయి మొత్తాలను రాబట్టుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వాటిని విక్రయించు అధికారాలతో దిగువ రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నెం.లలో చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తి/ని స్వాధీనంచేసుకున్నారు. అమ్మకం అనుసరి దిగువ సంతకంధారుచ వెబ్‌సైట్: https://bankauctions.in/ వద్ద కల్పించిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా చేపట్టబడును.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు /హామీదారులు/లాన్ నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీచేయు తేది
1) శ్రీ.దిల్షాద్ మహ్మద్ (రుణగ్రహీత) 2) శ్రీమతి పర్వీన్ అస్మా (సహ-రుణగ్రహీత), ఇ.నెం. 12-1-490/40/ఏ/3/2, మొదటి అంతస్తు, హుడా కాలనీ ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500028 **LAN: AP/HDB/LBNG/ A000000076**	**22.02.2023 రూ.40,58,158/-** (రూపాయలు నలబైలక్షల యాభైఎనిమిదివేల ఒకవంద యాభైఎనిమిది మాత్రమే)	బాకీపడిన మొత్తం **16-02-2024.** నాటికి **Rs. 44,85,982 /-**	లాంఛనప్రాయ స్వాధీనతా **27/06/2023**	**Rs. 28,80,000 /-**	**15-04-2024 & 22-04-2024 1100 hrs -1400 hrs** ---------- ధరావత్తును చివరి తేది: 06.05.2024న సా.500గం.లు
			బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	ధరావత్తు (ఈఎండి): **రూ.2,88,000/-**	ఇ-వేలం తేది/సమయం: **07-05-2024 1100 hrs-1300 hrs.**

స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామపంచాయతీ ఏరియా లిమిట్స్, 6వ బ్లాక్, గోరంట్ల గ్రామంలోని ఎక.10.06 సెంట్ల విస్తీర్ణపు డోర్ నెం